జెండా ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ

త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్న కలెక్టర్ టీఎస్ దివాకర

ములుగులో నృత్యాలు చేస్తున్న చిన్నారులు

జెండాకు వందనం చేస్తున్న ములుగు ఎస్పీ డాక్టర్ శబరీశ్

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

అభివృద్ధిలో దూసుకెళ్తున్నాం..

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- గణతంత్ర వేడుకల్లో జయశంకర్ భూపాలపల్లి, ములుగు కలెక్టర్లు రాహుల్ శర్మ, టీఎస్ దివాకర
- పాల్గొన్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే జీఎస్ఆర్, ఎస్పీలు కిరణ్‌ఖరే, డాక్టర్ శబరీశ
- ఆకట్టుకున్న శకటాలు, స్టాల్స్
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు అందజేత

వేడుకల్లో మాట్లాడుతున్న పీవో చిత్రమిశ్రా

భూపాలపల్లిలో చిన్నారుల నృత్య ప్రదర్శన

కృష్ణ కాలనీ/ములుగురూరల్, జనవరి 26 : అభివృద్ధిలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలు అగ్రగామిగా నిలిచాయని ఆ జిల్లాల కలెక్టర్లు రాహుల్‌శర్మ, టీఎస్ దివాకర అన్నారు. ఆదివారం భూపాలపల్లిలోని కృష్ణ కాలనీలో గల అంబేద్కర్ క్రీడామైదానంలో, ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కలెక్టర్లు రాహుల్‌శర్మ, టీఎస్ దివాకర, మంత్రి సీతక్క, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎస్పీలు కిరణ్‌ఖరే, డాక్టర్ శబరీశ్‌లు అతిథులుగా హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా కలెక్టర్లు రాహుల్‌శర్మ, టీఎస్ దివాకర జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పేదలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నెల 16నుంచి 20వ తేదీ వరకు రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు క్షేత్రస్థాయి విచారణ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం 21 నుంచి 24వరకు అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ప్రజల సమక్షంలో గ్రామసభ నిర్వహించి జాబితాలో పేర్లు లేని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఆదివారం నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఈ పథకాలు చిట్టచివరి లబ్ధిదారులకు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యమేరకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాల్లో ప్రభుత్వం ఇప్పటి వరకు చేపట్టిన పథకాలు, లబ్ధిదారులు వివరాలు, జరిగిన అభివృద్ధి వివరించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..

76గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆయా పాఠశాలలు, కళాశాల విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. గొల్ల బుద్ధారం పాఠశాల విద్యార్థులు రేణుక ఎల్లమ్మ పాటకు చేసిన నృత్యం ఎంతగానో ఆకర్షించుకుంది. అనంతరం ఇద్దరు స్వాతంత్ర్య సమరయోధులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖారెలు శాలువాలతో సన్మానించారు.

ఆకట్టుకున్న శకటాలు, స్టాల్స్

76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమాచారశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, సంక్షేమ శాఖ వైద్య ఆరోగ్య, పౌరసరఫరాలు, ఉద్యానవన, వ్యవసాయశాఖ, సింగరేణి కోల్ మైన్స్ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. జిల్లా మత్స్యశాఖ, వ్యవసాయ శాఖ, సింగరేణి కంపెనీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శకటాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం భూపాలపల్లి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 240మంది ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. భూపాలపల్లిలో జిల్లా అడిషన్ కలెక్టర్లు విజయలక్ష్మి, అశోక్ కుమార్, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డులను అందజేసిన మంత్రి సీతక్క..

ములుగు జిల్లాలో మొత్తం 237మంది అధికారులు ఉత్తమ సేవలు అందించి అవార్డులకు ఎంపిక అయ్యారు. ఆదివారం తంగేడు మైదానంలోని గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క 237మంది అధికారులకు అవార్డులను అందజేసి అభినందించారు. అనంతరం వేదిక ఆవరణలో ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీతక్క సందర్శించారు. ఈ వేడుకల్లో జిల్లా, మండల స్థాయి అధికారులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

రూ. 5.33 కోట్లతో మేడారం జాతరకు ఏర్పాట్లు

ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా

ఏటూరునాగారం : వచ్చే నెలలో జరిగే మేడారం మినీ జాతరకు నిర్వహణకు రూ. 5.33 కోట్లతో 69 పనులను పది శాఖల ద్వారా చేపడుతున్నట్లు ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా తెలిపారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పతాకావిష్కరణ చేసిన అనంతరం పీవో మాట్లాడారు. గిరిజన సంక్షేమం కోసం చేపడుతున్న నిధులు, జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఐటీడీఏ ద్వారా నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, కళాశాలల్లో 25,572మంది విద్యార్థులకు చదువుకునే అవకాశం కలిగిందన్నారు. టీఆర్ఎఫ్ కింద ఈ సంవత్సరంలో 59మంది గిరిజనులకు ఆర్థిక సహాయం అందించనట్లు తెలిపారు. తమిళనాడులో జరిగే ట్రైబల్ కల్చరల్ యాక్టివిటీస్‌లో పాల్గొనేందుకు 36 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. క్రీడల్లో ప్రోత్సహించడంతో పలువురు విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐటీడీఏ పరిధిలో పనిచేస్తున్న బెస్ట్ ఎంప్లాయీస్‌కు ప్రశంసా పత్రాలను పీవో అందజేశారు. వేడుకల్లో డీడీ పోచం, ఈఈ వీరభద్రం, ఏవో రాజ్‌కుమార్, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, మేనేజర్ శ్రీనివాస్, డీటీ అనిల్, జీసీడీవో సుగుణ, ఏసీఎంవో వాగ్యానాయక్, వివిధ పాఠశాలలకు చెందిన ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కిని కాంగ్రెస్

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణ కాలనీ, జనవరి 26 : దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు నేడు రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి రాష్ట్రాన్ని పాలిస్తున్నారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు పోలవైన అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో భూపాలపల్లి మున్సిపల్ చైర్పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్‌యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు పటేల్, బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కొత్త హరిబాబు, మంగళపల్లి తిరుపతి, ముంజంపల్లి మురళీధర్, మేకల రజిత, బానోత్ రజిత, ఎడ్ల మౌనిక, దార పూలమ్మ, బద్ది సమ్మయ్య, జక్కుం రవికుమార్, ఆధార్ మమత, నాగుల శిరీష, కో ఆప్షన్ నెంబర్లు ఐలయ్య, వజ్రమని, యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీబీ చారి నలిగేటి సతీశ్, బండార రవి, వేణు సంకటి మొగిలి, గుండ్ల కుమార్, ప్రసాద్, గడ్డం కుమార్‌రెడ్డి, యూత్ నాయకులు శ్రీకాంత్‌పటేల్, రాకేశ్, యుగేంద్రచారి, పోలవేణి మహేందర్, భాస్కర్, మహిళా అధ్యక్షురాలు తిరుపతమ్మ పాల్గొన్నారు. అలాగే భూపాలపల్లి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాలు ఆవిష్కరించిన అధికారులు, వివిధ పార్టీల నాయకులు

జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

చిట్యాల/ మల్హర్/మహదేవపూర్(కాళేశ్వరం)/గణపురం/కాటారం/ఏటూరునాగారం/ వాజేడు/గోవిందరావుపేట/తాడ్వాయి/మంగపేట/కన్నాయిగూడెం/వెంకటాపురం(నూగూరు)/వెంకటాపూర్/ములుగు/రేగొండ/మహాముత్తారం : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలు, ప్రభుత్వ, ప్రైవేట్ పా ఠశాలలు, విద్యాసంస్థల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించా రు. మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశా రు. వారివారి కార్యాలయాల్లో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, హెచ్ఎంలు, వైద్యాధికారులు, పీఏసీఎస్ చైర్మన్లు, సీఐలు, ఎస్సైలు ఎంపీవోలు, వ్యవసాయ శాఖ అధికారులతోపాటు వి విధ శాఖల అధికారులు, బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

జెండా ఆవిష్కరించిన ఎస్పీ కిరణ్‌ఖరే..

భూపాలపల్లి రూరల్ : భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందికి, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, డీపీఓ ఏవో ఫర్హాన, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరించిన జీఎం

భూపాలపల్లి సింగరేణి జీఎం కార్యాలయంలో జీఎం ఏ.రాజేశ్వర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఎండీ క్వాంటర్స్‌లోని కాకతీయ మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంపిక అయ్యారు. ఆదివారం చాయి. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం కవీంద్ర, ఏరియా అధికార ప్రతినిధి కే మారుతి, సింగరేణి అధికారులు, కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో..

కృష్ణ కాలనీ : జడ్పీ కార్యాలయంలో జడ్పీ సీఈవో, జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజేశ్వర్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బూరుగు రవి కుమార్, ఆయా జిల్లా కార్యాలయాల ముందు ఆయా జిల్లా అధికారులు, ఆయా కుల సంఘాల నాయకులు తమ తమ వీధుల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, ఆయా అవార్డుల కౌన్సిలర్లు, ఆయా జిల్లా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ నారాయణబాబు జాతీయ జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే జయరాంరెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రామచంద్రా రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జీ అఖిల, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కూనూరి సురేశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, వైస్ ప్రెసిడెంట్ ఎన్ విష్ణువర్ధన్‌రావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, పీపీ ఏదులాపురం శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

జెండాలు ఆవిష్కరించిన ప్రముఖులు..

ములుగురూరల్ : ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. జిల్లా కోర్టు వద్ద ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి. సూర్యచంద్రకళ జెండాను ఆవిష్కరించారు. సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్యలాల్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి సౌఖ్య, న్యాయవాదులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ పి. శబరీష్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రవీందర్, సీఐ కార్యాలయంలో సీఐ శంకర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వెంకటేశ్వరరావు, అదేవిధంగా ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ జగదీశ్వర్, మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ మోహన్‌లాల్, ములుగు , మల్లంపల్లి తహసీల్దార్ కార్యాలయాల వద్ద తహీసీల్దార్ విజయ్‌భాస్కర్, ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో వెంకటేశ్, విద్యాశాఖ కార్యాలయం వద్ద డీఈవో పాణిని, వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద డీఎంహెచ్‌వో గోపాల్‌రావు, ప్రభుత్వ డ్రిగీ కళాశాలలో ప్రిన్సిపాల్ మల్లేశం, సంక్షేమ భవనంలో ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు జెండాలను ఆవిష్కరించారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సైతం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మోపా కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు అచ్చుసూరి కిషన్, ఆటో యూనియన్, యువజన సంఘాల ఆధ్వర్యంలో సైతం వేడుకలు జరిగాయి.

జెండాను ఆవిష్కరించిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు

ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి, జిల్లా నాయకుడు పోరిక గోవింద్‌నాయక్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- మంత్రి సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల పత్రాలు పంపిణీ


పథకాల అర్హత పత్రాలను పంపిణీ చేసిన అనంతరం లబ్ధిదారులతో మంత్రి సీతక్క, కలెక్టర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్

భూపాలపల్లి రూరల్/ములుగురూరల్/గోవింద రావుపేట/చిట్యాల/మహదేవపూర్/మంగపేట/వెంకటాపూర్/గణపురం/కాటారం/ఏటూరునాగారం/వాజేడు/వెంకటాపురం(నూగూరు)/తాడ్వాయి/మల్హర్, జనవరి 26 : గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులను క్రోడీకరించి అర్హత కలిగిన వారికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని, మంత్రి సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ములుగు పరిధిలోని జీవంతరావుపల్లిలో, గోవిందరావుపేట మండలంలోని రాఘవపట్నంలో, వెంకటాపూర్ మండలంలోని లింగాపూర్ గ్రామంలో మంత్రి సీతక్క కలెక్టర్ టీఎస్ దివాకర, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్‌తో కలిసి, భూపాలపల్లి మండలంలోని రాంపూర్, చిట్యాల మండలంలోని ముచినిపర్తి, రేగొండ మండలంలోని లింగాల, గోరికొత్తపల్లి మండలంలోని రామగుండాలపల్లెలో, గణపురం మండలంలోని బుర్రకాయల గూడెంలో డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డి, కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే మహదేవపూర్ మండలంలోని ఎల్కేశ్వరంలో భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మంగపేట మండలంలోని పూరేడుపల్లిలో అదనపు కలెక్టర్ సంపత్‌రావు, కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో డీఆర్డీవో నరేశ్‌తో కలిసి సబ్‌కలెక్టర్ మయాంక్ సింగ్ పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి సీతక్క, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, అధికారులు మాట్లాడుతూ రాష్ట్రంలోని మండలానికి ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని ఆదివారం లబ్ధిదారులకు నాలుగు పథకాలకు సంబంధించి పత్రాలను అందజేసినట్లు తెలిపారు. కాగా, ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్‌లో ములుగు, వెంకటాపూర్, కొత్తగూడ మండలాలకు చెందిన దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ చేపట్టగా మంత్రి సీతక్క అందజేశారు. ములుగులో మండల ప్రత్యేక అధికారి కొమురయ్య, డీసీఎస్‌వో షాపైజల్ హుస్సేనీ, తహసీల్దార్ విజయ్ భాస్కర్, అలింకో సంస్థ ప్రతినిధి సాయి కుమార్, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా, రాష్ట్ర నాయకులు పెద్ద బోయిన శివవాస్, పూజరి మాణిక్యం, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. గోవిందరావుపేటలో డీఈవో సురేశ్, తహసీల్దార్ సృజన్‌కుమార్, ఎంపీడీవో జవహర్‌రెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. వెంకటాపూర్‌లో తహసీల్దార్ గిరిబాబు, ఎంపీడీవో రాజు పాల్గొన్నారు. చిట్యాలలో తహసీల్దార్ హేమ, ఎంపీడీవో జయశ్రీ, ఎంపీవో రామకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, పంచాయతీ కార్యదర్శి మహేశ్ పాల్గొన్నారు. రేగొండలో ఆర్డీవో రవి, తహసీలార్లు శ్వేత, వీరభద్రం, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, వ్యవసాయ అధికారి వాసుదేవరెడ్డి, మండల ప్రత్యేక అధికారి సునిల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ విజ్ఞాన్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య పాల్గొన్నారు. గణపురం మండలంలోని బుర్రకాయల గూడెంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్. గణపురం పీఏసీఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్, డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, మండల స్పెషల్ ఆఫీసర్ కుమారస్వామి, తహసీల్దార్ సత్యనారాయణస్వామి. ఎంపీడీవో ఎల్ భాస్కర్, ఏవో ఐలయ్య, ఏపీవో రాజు, పంచాయతీ కార్యదర్శి రాజు, టీఏలు శ్రవణ్‌కుమార్, నవ్య, రాజశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి పాల్గొన్నారు. మహదేవపూర్‌లో మండల ప్రత్యేక అధికారి, డీఎల్‌పీవో వీర భద్రయ్య, తహసీల్దార్ ప్రహ్లాద్‌రాథోడ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డీటీ కృష్ణ, ఏపీవో రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, జీపీ కార్యదర్శులు గాయత్రి, సమ్మయ్య, సతీశ్, సృజన్ పాల్గొన్నారు. మంగపేట మండలంలోని పూరేడుపల్లిలో తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో భద్రు, ఏవో చేరాలు, ఎంపీవో మమత, ఆర్ఐ శ్రీనివాస్, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు, పలు విభాగాల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కాటారం మండలం ధన్వాడ లో ఎంపీడీవో బాబు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీవో వీర స్వామి, ఏవో పూర్ణిమ, డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్, ఏపీవో వెంకన్న, ఆర్ఐ వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శులు ఉమాదేవి, షఫీర్‌ఖాన్, కరుణాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఏటూరునాగారం మండలంలోని ముల్లకట్ట గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ డీడీ పోచం, మండల ప్రత్యేకాధికారి రాంపతి, తహసీల్దార్ జగదీశ్వర్, ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఏవో వేణుగోపాల్, డీటీ అనీల్, ఎంపీవో కుమార్, ఎస్సై తాజొద్దిన్, ఏపీవో చరణ్‌రాజ్, రాష్ట్రరోడ్డు రవాణాశాఖ డైరెక్టర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు, పంచాయతీ కార్యదర్శి మంజుల పాల్గొన్నారు. వాజేడు మండలంలోని టేకులపల్లిలో మండల ప్రత్యేక అధికారి సర్దార్ సింగ్ మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ యగ్గడి అంజయ్య, తహసీల్దార్ శ్రీరాముల శ్రీనివాస్, ఎంపీవో శ్రీకాంత్ నాయుడు, గిర్నావరి కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు. వెంకటాపురం(నూగూరు) మండలంలోని రాఘవపల్లి గ్రామంలో లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీరాజయ్య, ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్, ఎంపీవో హనుమంతరావు, పీఏసీఎస్ చైర్మన్ చిడెం మోహన్‌రావు పాల్గొన్నారు.

తాడ్వాయి మండలంలోని అంకంపల్లిలో అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) మహేందర్ జీ ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీపీవో దేవరాజ్, ఎంపీడీవో సుమణవాణి, డిప్యూటీ తహసీల్దార్ సురేశ్‌బాబు, ఎంపీవో శ్రీధర్, ఆర్ఐ సాంబయ్య పాల్గొన్నారు. మల్హర్ మండలంలోని నాచారం గ్రామంలో అదనపు కలెక్టర్ అశోకుమార్ లబ్ధిదారులకు పథకాలకు సంబంధించిన పత్రాలను అందించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి అవినాష్, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్యాంసుందర్, ఏవో శ్రీజ, ఏఈ హరిత, పీఏసీఎస్ చైర్మన్ మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా విజయలక్ష్మి

కృష్ణ కాలనీ, జనవరి 26 : భూపాలపల్లి మున్సిపాలిటీ పాలకవర్గం పదవీ కాలం ఐదేళ్ల పూర్తి చేసుకుని ఆదివారంతో ముగిసింది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనిలో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) విజయలక్ష్మిని నియమిస్తూ మున్సిపల్ చీఫ్ సెక్రటరీ దాన కిశోర్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

నామమాత్రంగా పథకాల పంపిణీ

మహాముత్తారం, జనవరి 26 : తెలంగాణ ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలు రిపబ్లిక్ డే రోజు మండలానికి ఒక గ్రామంలో ప్రారంభిస్తామని చెప్పడంతో ఆదివారం మహాముత్తారం మండలం మాదారం గ్రామంలో అధికారులు గ్రామసభ ఏర్పాటు చేశారు. తూతూ మంత్రంగా ఇందిరమ్మ ఇండ్లు ఇద్దరికీ, ఆత్మీయ రైతు భరోసా మరో ఇద్దరికి పత్రాలు చేతిలో పెట్టి అధికారులు చేతులు దులుపుకున్నారని మహాముత్తారం సింగిల్ విండో డైరెక్టర్ అల్లావుద్దీన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బొబ్బిలి వెంకటయ్య అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

మృతుడి కుటుంబానికి గండ్ర పరామర్శ

భూపాలపల్లి రూరల్ : భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీకి చెందిన సాయి ప్రసన్న అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వ